ప్రజాశక్తి

శనివారం 27 ఏప్రిల్ 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

విపిఆర్ నామినేషన్‌పై ఉత్కంఠ..!

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శుక్రవారం జిల్లా వ్యాపితంగా నామినేషన్ల పరిశీలన జరిగింది. నెల్లూరు పార్లమెంట్, ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో 47 మంది ధరఖాస్తులను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. ఎంపి అభ్యర్థులు 21 మంది నామినేషన్లు వేయగా, అందులో వివిధ కారణాలతో ఆరుగురు నామినేషన్లు తిరస్కరించారు. అసెంబ్లీకి మొత్తం 171 మంది దరఖాస్తు చేశారు. అందులో 41 మంది నామినేషన్లు అధికారులు పక్కన పెట్టారు. టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నామినేషన్ వ్యహార విషయంలో పెద్ద ఎత్తున రగడ జరిగింది. ఆయన ధరఖాస్తు తిరస్కరించాలని వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి పట్టుపట్టారు. ఎన్నికల అధికారి ఆయన ఫిర్యాదును పక్కన పెట్టారు. కొద్ది సేపు టిడిపి, వైసిపి నేతల మధ్య వివాదం సాగింది. ఎన్నికల అధికారి హరినారాయణ నిర్ణయంతో సర్దుమణిగింది.

-టిడిపి, వైసిపి నేతల వాగ్వాదం
-47 ధరఖాస్తులు తిరస్కరణ
-145 మందికి అర్హత
-విపిఆర్ నామినేషన్‌కు అనుమతి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శుక్రవారం జిల్లా వ్యాపితంగా నామినేషన్ల పరిశీలన జరిగింది. జిల్లా ఎన్నికల అదికారి హరినారాయణన్ పర్యవేక్షణలో కలెక్టరేట్‌లో పరిశీలిన సాగింది. ఎంపి స్థానానికి 21 మంది దరఖాస్తు చేశారు. అందులో ఆరుగురు ఇండిపెండెంట్ అభ్యర్థుల ధరఖాస్తులు వివిధ కారణాలతో తిరస్కరించారు. టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నామినేషన్ తిరస్కరించాలని వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి ఫిర్యాదు చేశారు. ఆయనకు విదేశాల్లో, దేశంలో ఉన్న ఆస్తులు, పెట్టుబడులను నామినేషన్‌లో జత పరచలేదని అందువల్ల ఆయన నామినేషన్ రద్దు చేయాలని కోరారు. కలెక్టరేట్‌కి వచ్చి జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణన్‌కు ఫిర్యాదు చేశారు. అంతా పరిశీలించిన తరువాత వేమిరెడ్డి నామినేషన్‌ను ఆయన అనుమతిచ్చారు. దీనిపై న్యాయనిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించారు. టిడిపి నేత రూప్‌కుమార్‌యాదవ్, విజయసాయిరెడ్డి ఓడిపోతారనే భయంతో ఇలాంటి వివాదాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. వేమిరెడ్డి నామినేషన్ వ్యవహారం కొద్ది సేపు ఉత్కంఠ రేపింది. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో మొత్తం 171 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో 41 నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. 130 మంది అర్హత సాధించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 17 మంది నామినేషన్లు దాఖలు చేశారు. అందులో నాలుగు నామినేషన్లను అధికారులు పక్కన పెట్టారు. ఇక్కడ 13 మంది అర్హత సాధించారు. నెల్లూరు రూరల్‌లో 13 మంది నామినేషన్ వేయగా, అందులో ఒక్కటి పక్కన పెట్టారు. 12 మంది అర్హత సాధించారు. నెల్లూరు నగరం నుండి 26 మందినామినేషన్లు దాఖలు చేశారు. 8 మంది నామినేషన్లు తిరస్కరించారు. 18 మంది అర్హత సాధించారు. కావలిలో 25 మంది నామినేషన్లు వేశారు. 10 తిరస్కరించారు. 15 మంది అర్హత సాధించారు. కందుకూరు నియోజకవర్గంలో 25 నామినేషన్లు దాఖలుచేశారు. ఒక్కటి పక్కన పెట్టారు. 24 మంది అర్హత సాధించారు. ఉదయగిరిలో 22 నామినేషన్లు వేశారు. 6 తిరస్కరించారు. 16 మంది అర్హత సాధించారు. కోవూరులో 28 నామినేషన్లు వేశారు. అందులో 9 తిరస్కరించారు. 19 మంది అర్హత సాధించారు. ఆత్మకూరులో 15 మంది నామినేషన్లు వేశారు. అందులో 2 తిరస్కరించారు. 13 మంది అర్హత సాధించారు. నేడు, రేపు సెలవు ప్రకటించారు. 29న నామినేషన్లు ఉపసంహాకరణ ఉంటుంది. అందుకోసం అభ్యర్థులు కసరత్తులు చేస్తున్నారు

బిజెపి పాలనను అంతమొందించాలి

ఓటర్లను అభ్యర్థిస్తున్న ఇండియా బ్లాక్ సిపిఎం నగర నియోజకవర్గ అభ్యర్థి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి అత్యంత దుర్మార్గభరితంగా అరాచక పాలన సాగిస్తున్నాయని సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ అన్నారు. శుక్రవారం నెల్లూరునగర నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి ఇండియా బ్లాక్ సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న మూలం రమేష్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 49,50వ డివిజన్ పరిధిలోని సంతపేట ప్రాంతంలోని మహాలక్ష్మమ్మ గుడి ప్రాంతం, బిఇడి కళాశాల ప్రాంతం, ఈద్గామిట్ట, సిరిచాపల వీధి, తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజ గోపాల్, ఇండియా బ్లాక్ సిపిఎం నగర అభ్యర్థి మూలం రమేష్‌లు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోని బిజెపి తన పదేళ్ల

▶ 2లో

పారదర్శకంగా ఎన్నికల విధులు

మాట్లాడుతున్న పోలీస్ అబ్జర్వర్ అశోక్ టి దుదే, ఎస్‌పి ఆరీఫ్

ప్రజాశక్తి-నెల్లూరు

ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా పోలీసు శాఖ సిబ్బంది, ఎస్ఈబి పోలీసుల ఎన్నికల విధులను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా పోలీసు అబ్జర్వర్ అశోక్ టి దుధే పేర్కొన్నారు. శుక్రవారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై ఎస్‌పి కె.ఆరీఫ్ హాఫీజ్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా నైసర్గిక, భౌగోళిక విస్తీర్ణం, సరిహద్దులు అసెంబ్లీ/పార్లమెంట్ నియోజ కవర్గాలు, మండలాలు, పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ స్టేషన్ లు, ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తీసుకుంటున్న చర్యలు, విధుల గురించి వివరించారు. అనంతరం ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా తీసుకున్న బందోబస్తు చర్యలు, చెక్‌పోస్టుల ఏర్పాటు-పనితీరును, సెక్యూరిటీ తదితర ఏర్పాట్లను, ఎన్నికల కోడ్ అమలు నుండి ఇప్పటి వరకు జిల్లాలో సీజ్ చేసిన నగదు, మద్యం, ఇతర వస్తువులు, కేసుల వివరాలు, ఎంసిసి ఉల్లంఘన కేసులు, ఎన్‌బిడబ్ల్యూఎస్, బైం డోవర్ వివరాలు, డిపాజిట్ చేసిన ఆయు ధాల వివరాలు, గత ఎన్నికలలో నమోదయిన

▶ 2లో

28న కందుకూరుకు సిఎం జగన్ రాక ▶ 8లో

దళారుల మాటలు నమ్మొద్దు ▶ 8లో

వలంటీర్లు రాజీనామా ▶ 8లో

గంజాయి స్వాధీనం

ఎస్‌పి ఆరీఫ్

ప్రజాశక్తి-నెల్లూరు

ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో నగదు, మద్యం, మాదక ద్రవాల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు తీసుకుందని ఎస్‌పి కె.ఆరీఫ్ హాఫీజ్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాటాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో పోలీసు చెక్‌పోస్టులు, నగరంలోని ప్రధాన కూడళ్లల్లో పోలీసులు విస్తృత స్థాయిలో ప్రతినిత్యం తనిఖీలు నిర్వహిస్తు న్నారన్నారు. శుక్రవారం నిర్వహించిన తనిఖీలల్లో సర్వేపల్లిలో మూడు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. అదే విధంగా తగిన రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న నగదును దర్గామిట్ట పరిధిలో రూ.88,000/-, ఏఎస్ పేట పరిధిలో రూ.1,02,000/- నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. బాలాజీనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి రూ. 3,500 నగదును స్వాధీనం చేసు కోవడం తోపాటు ఐదు గురు సభ్యులను అదుపు లోకి తీసు కున్నా మన్నారు. ముత్తుకూరు పరిధిలో-16, నెల్లూరు రూరల్-10, చేజెర్ల-13, దుత్తలూరు-10, కొండాపురం-10 ఎఫ్‌జె వాష్-1800 లీటర్లు , ఎస్ఈబి-400 మద్యం బాటిల్స్ లను సీజ్ చేశామన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు రూ.50వేలకు మించి నగదు, ఎక్కువ నగలు తీసుకెళ్లొద్దని, ఒకవేళ అవసరాల రీత్యా తీసుకెళ్తే సంబంధిత ఆధారాలు, ధవీకరణ పత్రాలను అధికారులకు చూపించాల్సి ఉంటుందన్నారు.

వైసిపి పాలనలో

రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

సినీ హీరో నందమూరి బాలకృష్ణ - గుడ్లూరులో ఎన్నికల చారం

నెల్లూరులో మాట్లాడుతున్న సినీ హీరో నందమూరి బాలకృష్ణ

ప్రజాశక్తి-గుడ్లూరు

ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పథకాల పేరుతో రాష్ట్రాన్ని నాశనం శాడని హిందూపురం ఎంఎల్ఎ, సినీ హీరో నందమూరి బాలకృష్ణ వైసిపి ప్రభుత్వం విధానాలపై శుక్రవారం ధ్వజమెత్తారు. శుక్రవారం సాయంత్రం 4:30 గంటల సమయానికి గుడ్లూరు మండలం తెట్టు చేరుకున్న బాలకృష్ణకు కందుకూరు టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం బైక్ ర్యాలీతో కార్యకర్తలు కదిలి గుడ్లూరు బస్టాండ్ సెంటర్‌కు చేరుకున్నారు. గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో ప్రజా రథం పైకి నందమూరి బాలకృష్ణ చేరుకోగానే అభిమానులు కార్యకర్తలు కేరింతలు కొట్టారు. బాలకష్ణ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం విధానాలపై విమర్శలు కురిపించారు. మద్యపానం నిషేధం అంటూ కల్తీ మద్యం అమ్మకాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు టిడిపికి ఓట్లు వేసి గెలిపించాలని బాలకష్ణ ప్రజల్ని కోరారు. రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా పన్ను రూపంలో ప్రజల దగ్గర వసూలు చేయడమే గాక ధరలు విఫరీతంగా పెంచి సామాన్య ప్రజలని నిలువు దోపిడి చేశాడని ఆరోపించారు. పెట్రోలు, డీజిల్ ,గ్యాస్ ధరలు విపరీతంగా పెంచేశాడని జగన్ ని దుయ్యబటారు. టిడిపి కందుకూరు ఎంఎల్ఎగా పోటీ చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావును, నెల్లూరు పార్లమెంటు స్థానానికి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. మండలం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు బాలకష్ణని చూసేం దుకు ఎగప డ్డారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని భద్రత ఏర్పాట్లు పరిరక్షించారు.

బిజెపి పాలనను అంతమొందించాలి

మొదటి పేజీ తరువాయి

పాలనలో గత ఎన్నికల సమయంలో ఓటర్లకు చేసిన ఒక్క హామీ కూడా అమలు చేసిన పాపాన పోలేదన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కరించేందుకు ఏడాదికి 2 కోట్ల ఉద్యోగావకాశాలు కల్పిస్తామని ఆర్భాటంగా హామీలు చేసి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేసి మరి కొన్ని సంస్థలను మూతవేసిందన్నారు. దేశ సంపదనంతా కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ విదేశాలకు తాకట్టు పెడుతుందన్నారు. వైద్య ఖర్చులు అనూహ్యంగా పెరిగిపోతున్నా యని, ప్రయాణ ఖర్చులు ఆదే విధంగా పెరిగిపోతున్నాయన్నారు. దేశంలో 80 కోట్ల మంది రేషన్ బియ్యం తిని జీవస్తుంటే దేశం వెలిగిపోతుందని ప్రధాని నరేంద్రమోడీ చెప్పడ్డం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిందని, ఎంతో మంది ప్రాణాలను త్యాగం చేసి పోరాటం చేసి సాధించుకున్న విశాఖ ఉక్కును మూసివేసేందుకు సిద్ధపడిందన్నారు. రైల్వే జోన్ ప్రకటించలేదని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించలేదని, రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. వైసిపి ప్రభుత్వం తన ఐదేళ్ల పాలనలో రూ.12.50 లక్షల కోట్లు అప్పులు తీసుకొచ్చి సంక్షేమ పథకాల పేరుతో బటన్ నొక్కి రూ.2.50 లక్షలు మాత్రమే అందజేసిందన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసి పార్టీ సిపిఎం మాత్రమే అన్నారు. ఈ నేపథ్యంలో నగర నియోజకవర్గానికి ఇండియా బ్లాక్ బలపరిచిన సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్షత్రం, పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న కె.రాజు ఎన్నికల గుర్తు హస్తంపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. సిపిఎం జిల్లా నాయకులు పి.చంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోని రెండు ప్రభుత్వాలు పోటీ పడి మరీ పేదప్రజలను పీడిస్తున్నా యన్నారు.కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ నాయకులు మన్నూరు భాస్కరయ్య, సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, అత్తిమూరు శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి కళాకారులు, సిపిఎం శాఖ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. 6,43,.40,87,92 ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం సాగించారు. కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, కొండా ప్రసాద్, ఎన్. మాలకొండయ్య, ఎస్కె ఖలీల్, విజయమ్మ, కె.కృష్ణమూర్తి, యు.గోపాల్, నిప్పోబాషా, ఎక్బాల్, నాగేశ్వరరావు, ఎస్కె ఖాదర్‌బాషా, తిరపతిరెడ్డి, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు. 13, 4,5 డివిజన్ల ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కె.సురేష్, ఎం.సుధాకర్, ఎస్‌డి హమీద్, సుబ్బయ్య, కరిముల్లా, శ్రీను పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎన్నికల విధులు

మొదటి పేజీ తరువాయి

కేసుల వివరాలు తెలిపారు. పోలీసు అధికార యంత్రాంగం, ఎస్ఈబి విభాగం అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదైన ఎన్నికల్లో ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో ఏఎస్‌పి (ఏఆర్), సబ్‌డివిజన్ అధికారులు సిఐలు, ఎస్‌బి తదితర విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి ఇందుకూరుపేట

ఇల్లు లేక కొత్తూరు గ్రామ వాసుల ఇబ్బంది పడుతున్నారని వేమిరెడ్డి నిలీమారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో టిడిపి, బిజెపి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వేమిరెడ్డి నీలిమారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేసి టిడిపి అందించే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నీలిమారెడ్డి మాట్లాడుతూ కొత్తూరు గ్రామంలో ప్రధానంగా ఇళ్ల సమస్య ఉందన్నారు. టిడిపి నాయకులు మునగాల రంగారావు, కైలాసం ఆదిశేషరెడ్డి, రామచంద్రయ్య, కుమార్, నెల్లూరు రవీంద్ర రెడ్డి, బిజెపి నేత కైలాసం శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-సీతారామపురం

సీతారామపురం మండల కేంద్రంలో టిడిపి కార్యాలయాన్ని మండల కన్వీనర్ కప్ప ప్రభాకర్‌రాజు మండల కోఆర్డినేటర్ చింతల శ్రీనివాసులు ఆధ్వర్యంలో టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ కుటుంబ సభ్యులు కాకర్ల సురేఖ శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బాబును మళ్లీ రప్పిద్దాం కార్యక్రమం సమావేశంలో ఆమె మాట్లాడుతూ కలిసికట్టుగా కూటమి నాయకులు కార్యకర్తలను కలుపుకొని తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. అందరికీ తెలుగుదేశం పార్టీ సుప్రీమ్ అని పార్టీ ఆదేశాలను తూ.చా. తప్పకుండా పాటిస్తూ ముందుకు సాగాలన్నారు. ఉదయగిరి ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల గెలుపునకు కృషి చేయాలన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు అని తెలిపారు. కార్యక్రమంలో సీతారామపురం సర్పంచ్ కొడవటికంటి భాగ్యమ్మ, మాజీ జెడ్‌పిటిసి కలివెల జ్యోతి, సీనియర్ నాయకుడు గాజులపల్లి చంద్రరెడ్డి, వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, చెన్నకేశవులు, వెంకటేశ్వర రెడ్డి, సర్పంచులు గాజులపల్లి భారతి, ఆదయ్య, ఎం.వెంకటసుబ్బయ్య, టిడిపి మండల యువ నాయకులు ఎడమ ప్రవీణ్, రఘురామయ్య, రాజేష్, ఆలూరు శ్రీనివాసులు, జనసేన నాయకుడు కాశీరావు, ఆలూరు రవీంద్ర, పాలిశెట్టి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ మహోత్సవం

ప్రజాశక్తి - లింగసముద్రం

మండలంలోని తిమ్మారెడ్డి పాలెంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గ్రామంలో ఉన్న కోదండరామస్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవం జరిపారు. నూతనంగా నిర్మించిన దేవాలయం తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వామి వారి కళ్యాణం కార్యక్రమాన్ని జరుపు కున్నారు. గ్రామంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం సీతారాములని దర్శించుకొని మొక్కులు చెల్లిం చుకున్నారు. కళ్యాణం కార్యక్రమం సందర్భంగా దేవాలయమును ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం స్వామివారిని గ్రామంలో ఊరేగింపు చేశారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

కావలి రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తాలూకా కార్యాలయం కాంపౌండు వెలుపల ట్రంకు రోడ్డు పక్కన ప్యూరిఫైడ్ కూలింగ్ వాటర్ చలివేంద్రం ఏర్పాటు చేయబడినది. డాక్టర్ కె.సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్స్ అసోసియేషన్ అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం న్నారు. వేసవికాలంలో ఈ చలివేంద్రం ఏర్పాటు అవసరమే కాక అభినందనీయమన్నారు. వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఆకుల రమణయ్యతో పాటు అసోసియేట్ అధ్యక్షుడు రవికుమార్, కార్యదర్శి సాయిరాం సింగ్, ట్రెజరర్ ఏపూరి వెంకయ్య, కార్యవర్గ సభ్యులు ఆదిశేషులు కృష్ణారావు, సాబ్జాన్, మన్నేపల్లి వెంకటేశ్వర్లు, అత్తోటి మాలకొండయ్య ఉన్నారు.

ఆనం, విపిఆర్ ప్రచారం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేటలో శుక్రవారం జరిగిన టిడిపి ఎన్నికల ప్రచారం అట్టహాసంగా జరిగింది. నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆత్మకూరు అసెంబ్లీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని మెయిన్ బజార్ నుండి దర్గా సెంటర్ మీదుగా కొనసాగిన టిడిపి నేతల ప్రచార యాత్ర గండువారిపల్లి వరకు కొనసాగింది. టిడిపి ఎంఎల్‌ఎ, ఎంపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆనం, విపిఆర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

'ఆనం'కు సన్మానం

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలో ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన తెలుగుదేశం ఆత్మకూరు నియోజకవర్గం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిని శుక్రవారం చిలకలమర్రి గ్రామంలోని సుబ్బరాజు నివాసంలో సోమశిల తెలుగుదేశం నాయకులు యోగు పెంచలయ్య ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు ఆనం రామనారాయణరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సోమశిలలో కైవల్యారెడ్డి ఎన్నికల ప్రచారానికి గ్రామ ప్రజల నుంచి భారీ స్పందన లభించిందని నాయకులు ఆయనకు వివరించారు. కార్యక్రమంలో సోమశిల తెలుగు తమ్ముళ్లు గువ్వల పెంచలయ్య, పొంగూరు మురళి, కె.నరసింహులు, ముక్కు నాగరత్నం, పోకల శ్రీనివాసరెడ్డి, అబ్దుల్ రెహమాన్, చంటి, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ కప్పరాల తిప్ప గ్రామం జామాయిల్ చెట్లు వద్ద ఉన్న బావిలో శుక్రవారం గుర్తుతెలియని మృతదేహం ఉన్నట్టు గ్రామస్తులు గుర్తించారు. అనంతరం పోలీసులు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు 30 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగి ఉండొచ్చని, మతుడి ఒంటిమీద దుస్తులు లేవని, చేతి మీద వెంకీ, సరోజ అని పేర్లు పచ్చబొట్టు వేయిం చుకున్నాడని, మృతుడి వివరాలు తెలియ రాలేదని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు

మండలంలోని పాలూరు ఎస్సీ కాలనీకి చెందిన పలు కుటుంబాలు కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో శుక్రవారం వైసిపిని వీడి టిడిపిలో చేరాయి. ఎస్సీ కాలనీకి చెందిన జలదంకి సురేష్, ఉపసర్పంచ్ దంతం సౌమ్య, దంతం ఏసుబాబు, ఆదిపోగు ప్రసాద్, రావినూతల కోటేష్, సర్వేపల్లి వంశీ, రావినూతల శ్రీనివాసులు, దంతం బాలకోటయ్య, ఆదిపోగు మోషే, జలదంకి చినకొండయ్య, రావినూతల ప్రకాశం, రావినూతల కొండలరావు, రావినూతల కళ్యాణ్, రావినూతల సురేంద్ర, జలదంకి ఇజ్రాయిల్, అంగలకుర్తి ఏసుమని, గౌడపేరు రమేష్, ఎండ్లూరి ఆదెమ్మ, దంతం విజయకుమారి, దంతం చిన్నకోటయ్య, రావినూతల మాల కొండయ్య, జలదంకి ఏసోబు, జలదంకి వినోద్ తదితరులు పార్టీలో చేరారు. పాలూరు దొండపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు సూరె వినోద్ కుమార్ రెడ్డి, జలదంకి సురేష్ ఆధ్వర్యంలో వీరంతా ఇంటూరి నాగేశ్వరావు చెంతకు చేరారు. పాలూరులో జరిగిన కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గొట్టిపాటి హరికష్ణ, బుస్సారెడ్డి కష్ణారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు రావుల రవి ఉన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్వతంత్ర అభ్యర్థి కొండా వెంకయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గంగపట్నం గ్రామంలోని శ్రీచాముండేశ్వరి అమ్మవారిని కోవూరు స్వతంత్ర ఎంఎల్‌ఎ అభ్యర్థి కొండ వెంకయ్య వారి అనుచరగణంతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికే తాను ఎంఎల్‌ఎగా పోటీ చేస్తున్నానన్నారు. కోవూరు నియోజకవర్గంలోని అనేక ప్రధాన సమస్యలపై గళం విప్పుతామన్నారు. ఇందుకూరుపేట మండలంలోని ప్రధాన సమస్యలైన డేవిస్‌పేట వంతెన, పళ్లిపాలెం బ్రిడ్జీ సమస్యలు అధికారి పార్టీ నేతలకు కనపడలేదా అని ప్రశ్నించారు. నవీన్, హరి, లోకేష్, బాబు, ఉన్నారు.

ప్రజాశక్తి
శనివారం 27 ఏప్రిల్ 2024

ముస్లిములకు అండగా ఉంటాం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ప్రచారం చేస్తున్న నారాయణ సతీమణి

ముస్లిములకు ఏ కష్టమొచ్చినా.. "మా కుటుంబం మీ వెంటే" ఉంటుందని.. గతంలో పొంగూరు నారాయణ ముస్లిం మైనార్టీలకు ఎనలేని సేవలు అందించారని ఎప్పటికీ అండగా నిలుస్తారని పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పేర్కొన్నారు. 52వ డివిజన్‌లోని ఇసుక డొంక పలు ప్రాంతాల్లో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రతి ఇంటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు, సైకిల్ గుర్తుకు ఓటు వేసి విపిఆర్, నారాయణలను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా పొంగూరు రమాదేవి మీడియాతో మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో ముస్లిం మైనార్టీలు ఎక్కువగా నివసిస్తున్నారని, నారాయణ మంత్రిగా ఉన్నప్పుడు నగరంలో పార్కులు, రోడ్లు, డ్రెయిన్లు, వేశారని,ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ముస్లిం సోదరులు వివాహం చేసుకునేందుకు అన్ని వసతులతో షాది మంజిల్ నిర్మించారని, రొట్టెల పండగ జరుపుకునే బారాషాహీద్ దర్గాను ఎంతో అభివృద్ధి చేసి భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేసి మన నెల్లూరులో జరిగే రొట్టెల పండుగను రాష్ట్ర పండుగగా గుర్తింపు తెచ్చేలా తీర్చిదిద్దారన్నారు. ముస్లిం పిల్లలు చదువుకునేందుకు పి .ఎస్.ఎం, హైస్కూల్లో అన్ని వసతులతో జూనియర్ కళాశాల ఏర్పాటు చేశారని,అక్కడ చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత ఉద్యోగాలలో ఉన్నారని వారే తమకు తెలియజేస్తున్నారన్నారు. మసీదుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించారని, చంద్రబాబు నాయుడు ముస్లిములపై ఎంతో మమకారంతో ముస్లిం మహిళల వివాహానికి దుల్హన్ పథకం ప్రవేశ పెట్టారన్నారు. రంజాన్ పండగకు ప్రతి ఇంటికీ రంజాన్ తోఫా అందించారన్నారు.

హామీలు నెరవేర్చని ఘనుడు చంద్రబాబు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి



ప్రచారం చేస్తున్న విజయసాయిరెడ్డి

ధనవంతులు, నిత్యం వ్యాపారాల్లో బిజీగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండని ప్రత్యర్థి టిడిపి కూటమి పార్టీకి చెందిన వ్యక్తులు నాయకులు కావాలో, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే వైసిపి నాయకులు కావాలో ఆలోచించుకోవాలని నెల్లూరు వైసిపి పార్లమెంటు అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని 40 వ వార్డులో సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్‌తో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు తేదేపా ఎంపి అభ్యర్థి నాసిరకం కాంట్రాక్టులు చేసి ప్రజల సొమ్ముదోచుకుంటున్నాడని, అలాగే ఆ పార్టీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణ విద్యను వ్యాపారం చేసుకొని అమ్ముకొంటున్నాడని, మహిళలను మోసం చేస్తున్నాడన్నారు. ఎన్నికల తరువాత వారిద్దరూ వారి వారి వ్యాపారాల్లో పూర్తిగా నిమగ్నమైపోతారని ప్రజలు ఏ మాత్రమూ పట్టించుకోరన్నారు. వారిద్దరూ డబ్బుతో ఓటర్లను ప్రలోభపెట్టాలని చేస్తున్నారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పేదవాడు, అతి సామాన్యుడు ఖలీల్ అహ్మద్ ను పోటీలో పెట్టాడని, ఆయన నిత్యం ప్రజలతోనే ఉంటాడ న్నారు. ప్రత్యర్థులు తనపై ఆరోపణలు చేస్తున్నట్లు తాను ఎక్కడికీ వెళ్లిపోనని, తాను నెల్లూరులోనే పెట్టి ఎరిగానని, ఇక్కడి ప్రజలు సమస్యలు తెలిసిన వాడినని, ఈ ప్రాంత ప్రజల మనోభావాలు ఆకళింపుచేసుకున్నా నన్నారు. తాను ఇక్కడే స్థిరనివాసం ఏర్పాటు చేసుకుంటానన్నారు. ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటానన్నారు. సమస్యల పరిష్కారమే ప్రధాన కర్తవ్యంగా పనిచేస్తానన్నారు. నెల్లూరులో రౌడీయిజాన్ని సమూలంగా నాశనం చేస్తానని, చట్టం పరిధిలో అన్నీ సవ్యంగా సాగేవిధంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి, రూప్ కుమార్ రౌడీయిజం చేస్తున్నారని, అది ఇక సాగనివ్వ నన్నారు. పార్టీని వెన్నుపోటు పొడిచి రూప్‌కుమార్ యాదవ్ వేమిరెడ్డి వెంట వెళ్లిపోయాడని, అతనికి పార్టీలోకి తిరిగి తీసుకునే ప్రసక్తేలేదన్నారు. పార్టీగేట్లు శాశ్వతంగా ఆయనకు మూసివేయబడ్డా యన్నారు.14 ఏళ్ల ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని, ప్రజలకు ఆయన మోసం చేశాడన్నారు. ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 99 శాతం హామీలు నెరవేర్చారని, రాష్ట్రంలో 87 శాతం మందికి లబ్ధిచేకూరిందన్నారు.

అనికేపల్లిలో ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-వెంకటాచలం

సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని టిడిపి మండల అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్ కోరారు. మండలంలోని అనికేపల్లి గ్రామంలో శుక్రవారం ఆయన స్థానిక, టిడిపి నేతలతో కలిసి సోమిరెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అనికేపల్లిలో సోమిరెడ్డి చేసిన పనులను ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో నిత్యావసర వస్తువులు, ధరలు విపరీతంగా పెరిగిపోయాయని విద్యుత్, బస్సు ఛార్జీలు సైతం పెరిగిపోవడంతో సామాన్య కుటుంబాలు చితికి పోతున్నాయన్నారు. చంద్రబాబు సిఎం అయితేనే రాష్ట్రానికి మళ్లీ మంచి రోజులు వస్తాయని సోమిరెడ్డి నాయకత్వంలో సర్వేపల్లి కి పూర్వ వైభవం వస్తుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్ల రవీంద్ర, గొట్టం బ్రహ్మయ్య, అనికేపల్లి టిడిపి నేతలు, రాజన్న సైన్యం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మందుతో నాకు సంబంధం లేదు:కాకాణి

విచారణ జరిపి చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సర్వేపల్లి నియోజకవర్గంలో ఏం జరిగినా చంద్రమోహన్‌రెడ్డి తన పేరు వాడుకుంటున్నారని, అక్కడ దొరికిన మందుతో తనకు ఎలాంటి సంబంధమూ లేదని మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సర్వేపలిల్లో పట్టుబడిన మద్యం తనకు సంబంధించిన వ్యక్తులదని, తనకు సంబంధం ఉందని చంద్రమోహన్‌రెడ్డి ఆరోపిస్తున్నారన్నారు. వారు ఎవరో తనకు తెలియదని, ఏం జరిగిందో విచారించి, చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. సర్వేపల్లిలో ఏం జరిగినా తనకు అంటకడుతున్నారని, ఓడిపోతాననే భయంతోనే ఇలా వ్యవహరిస్తున్నారన్నారు. గత ఎన్నికల సమయంలోనూ టిడిపి అధికారంలోకి వచ్చాక తనపై కేసు నమోదు చేశారన్నారు. ఇటీవల పొదలకూరులో జరిగిన చంద్రబాబు సభకు జనం లేకపోవడంతో తానే కారణమన్నట్లు మాట్లడుతున్నారని, అక్కడ కనీసం ఐదు వేల మందితో సమావేశంలో పెట్టలేని స్థితిలో చంద్రమోహన్‌రెడ్డి ఉన్నారన్నారు. ఆ సభకు కనీసం ఐదువేల మంది వచ్చారని నిరూపిస్తే తాను ఎన్నికల నుంచి తప్పు కుంటానని సవాల్ విసిరారు. మళ్లీ చంద్రమోహన్‌రెడ్డి ఓడిపోడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

డిగ్రీ పరీక్షల్లో ఆరుగురు డిబార్

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని కాకుటూరు వద్ద ఉన్న విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ కళాశాలల్లో శుక్రవారం జరిగిన సెమిస్టర్ పరీక్షల్లో ఆరుగురు విద్యార్థులు డిబార్ అయినట్లు వర్సిటీ పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ ఆర్ మధుమతి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం జరిగిన డిగ్రీ ఐదవ,ఆరవ సెమిస్టర్ పరీక్షల్లో మొత్తం 5797 మంది విద్యార్థులకు గాను 5387 మంది విద్యార్థులు హాజరు కాక 410 మంది విద్యార్థులు గైర్హాజయ్యారు.మధ్యాహ్నం జరిగిన నాల్గవ సెమిస్టర్ పరీక్షల్లో మొత్తం 4586 మంది విద్యార్థులకు గాను 4301 మంది హాజరు కాగా 285 మంది గైర్హాజరయ్యారు. నెల్లూరు వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఇద్దరు, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నాయుడుపేట ఇద్దరూ, పి.ఆర్.ఆర్.వి.ఎస్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఇద్దరు విద్యార్థులు డిబార్ అయినట్లు పేర్కొన్నారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి

ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతా

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు నారా చంద్రబాబు నాయుడు నడుం బిగించారని టిడిపి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి ప్రజల జీవితాలలో వెలుగు నింపుతారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొత్తవెల్లంటి గ్రామానికి చెందిన సోము అశోక్ రెడ్డి, పేరం మాధవ రెడ్డి, మారం దయాకర్ రెడ్డి, మారం వెంగనారాప రెడ్డి, కట్టా వెంకట రమణయ్య , మరియు 24వ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన సురేష్ రెడ్డి వారి మిత్రబృందం నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు రూరల్ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో శుక్రవారంతెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే యువతకు బంగారు బాటలు వేస్తారన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నానన్నారు. పార్లమెంటు సభ్యులుగా వేమిరెడ్డిని, ఎమ్మెల్యేగా తనను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నానని తెలిపారు.

ఆటో నడుపుతున్న విజయసాయిరెడ్డి

సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పేదలకు గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వంలో జరిగినంత సంక్షేమం ఎన్నడూ జరగలేదని, ముఖ్యంగా ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించామని నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు వైసిపికి తమ మద్దతు తెలుపుతూ రామూర్తినగర్ విజయసాయిరెడ్డి క్యాంపు కార్యాలయంలో సిఐటియు కార్మిక నాయకుడు మజ్జిగ మధు 75 మంది ఆటో డ్రైవర్లతో వచ్చి నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సిటీ అసెంబ్లీ అభ్యర్థి ఎండి ఖలీల్ అహ్మద్ సమక్షంలో పార్టీలో చేరారు. వారందరికీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అంతకుముందు వైఎస్ఆర్ సీపికి అభ్యర్థులకు మద్దతుగా ఆటోలతో ర్యాలీని నిర్వహించారు.నిరంతర శ్రామికులైన ఆటోడ్రైవర్ సోదరులందరి సంక్షేమం, వారి ఉపాధికి, వారి బతుకుకు భద్రత, శాశ్వత భరోసా కల్పించడం వైసిపి ముఖ్య లక్ష్యమన్నారు.

పార్టీలో చేరిన దృశ్యం

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-వెంకటాచలం

నెల్లూరు వేదాయపాలెంలోని సోమిరెడ్డి కార్యాలయంలో శుక్రవారం సర్వేపల్లి పంచాయతీకి చెందిన 18 కుటుంబాలవారు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
శనివారం 27 ఏప్రిల్ 2024

10మంది నామినేషన్లు తిరస్కరణ

- కావలి బరిలో నిలిచింది 15 మంది

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గంలో 25 మంది నామినేషన్లు దాఖలు చేయగా వారిలో 10 మంది నామినేషన్ లను అధికారులు శుక్రవారం పరిశీలనలో తిరస్కరించారు. వారిలో వైసిపి అభ్యర్థి రామిరెడ్డి ప్రతాపకుమార్ రెడ్డికి డమ్మీగా నామినేషన్ వేసిన ఆయన సతీమణి రామిరెడ్డి ఆదిలక్ష్మి, టిడిపి అభ్యర్థి దగ్గుమాటి వెంకట క్రిష్ణా రెడ్డికి డమ్మి నామినేషన్ వేసిన అయన కుమార్తె దగ్గుమాటి సంహిత నామినేషన్‌లను అభ్యర్థుల అంగీకారంతో తొలగించారు. స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేసిన గాలి రవి, రాచర్ల సంధ్యా రాణి, రాచర్ల వెంకట సుబ్బారావుల నామినేషన్లు సరిగ్గా పూర్తి చేయనందున తిరస్కరించారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన లేళ్లపల్లి సురేష్ బాబు, వైసిపికే అభ్యర్థి ఉప్పాల రవికిరణ్, సమాజ్ వాది పార్టీ అభ్యర్థి అన్నం లత, జై భీమ్ రావు భారత్ పార్టీ అభ్యర్థి మైనంపాటి ఏసురత్నం, రెవెల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ అభ్యర్థి గోసల రవికాంత్‌లు నామినేషన్ పత్రాలను పూర్తి చేయలేదని, కావాల్సిన పత్రాలు సమర్పించలేదని అధికారులు తిరస్కరించారు. కాగా 15మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు.

'కాకర్ల' నామినేషన్ స్వీకరణ

ప్రజాశక్తి-ఉదయగిరి : టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ తొలి నామినేషన్ స్వీకరణ చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజరమేష్ ప్రేమకుమర్ తెలిపారు. శుక్రవారం నామినేషన్‌ల పరిశీలనలో భాగంగా ఉదయగిరి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థిగా కాకర్ల సురేష్ అట్టహాసంగా దాఖలు చేసిన నామినేషన్‌ను ఆర్‌ఒ రాజా రమేష్ స్వీకరించినట్లు ఆయన తెలిపారు. మొత్తం కాకర్ల సురేష్ నాలుగు నామినేషన్ సెట్స్ దాఖలు చేయగా మూడింటిని తిరస్కరించి, మొట్టమొదట వేసిన నామినేషన్ స్వీకరించారు.

పార్టీలు మారుతున్న నాయకులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని పలువురు నాయకులు పార్టీలు మారడంలో నిమగ్నమై ఉన్నారు. ఎఎస్‌పేటకు చెందిన మైనారిటీ నాయకుడు వడ్డీ కాలేషా పెద్ద సంఖ్యలో తన అనుచరులతో టిడిపిలో చేరగా, ఎఎస్‌పేట మాజీ సర్పంచ్ సంధానిబాషా తన అనుచరులతో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా ఇప్పటి వరకు టిడిపిలో ఉన్న మైనారిటీ నాయకుడు రహంతుల్లా తన అనుచరులతో వైసిపిలో చేరారు. కాగా మండలంలో దేశం, వైసిపిల నాయకులు మండలంలోని అన్ని గ్రామాలలోని నాయకులను ప్రసన్నం చేసుకొనేందుకు పైరవీలు సాగిస్తున్నారు.

ఆరుగురి నామినేషన్లు తిరస్కణ

ప్రజాశక్తి-ఉదయగిరి

శుక్రవారం నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 22మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా పరిశీలనలో భాగంగా ఆరుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించగా 16 మంది నామినేషన్లు స్వీకరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18వ తేదీ నుండి 20వ తేదీ వరకు 22 మంది అభ్యర్థులు 41 నామినేషన్ల సెట్లు దాఖలు చేశారని తెలిపారు. పరిశ్రమలో భాగంగా ఆరుగురు అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించామని మిగిలిన 16మంది నామినేషన్లు స్వీకరించామని ఆయన తెలిపారు.

'ప్రజాగళం' విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-సంగం

ఆత్మకూరులో శనివారం జరిగే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజాగళం సభను కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు విజయవంతం చేయాలని అన్నారు. సంగంలోని టిడిపి కార్యాలయంలో జిల్లా నాయకులు బాణా శ్రీనివాసులు రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి నామినేషన్ కార్యక్రమం విజయవంతంగా జరిగిందని, అదే తరహాలో మాజీ సిఎం చంద్రబాబు నాయుడు సభను విజయవంతం చేయాలని కోరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర రెడ్డిలకు సంగం మండలంలో అత్యధిక మెజారిటీ వస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పిట్టు పట్టాభిరామిరెడ్డి, టిడిపి మైనార్టీ నాయకులు షేక్ బాబు, భాస్కర్ నాయుడు, మాఘం గిరి బాబు పాల్గొన్నారు.

రాజకీయంగా ఎదుర్కోలేకే దుష్ప్రచారాలు..

ప్రజాశక్తి-కావలి

2024 సార్వత్రిక ఎన్నికల్లో కావలి నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన పసుపులేటి సుధాకర్ నామినేషన్‌ను శుక్రవారం అధికారులు ఆమోదించారు. 22వ తారీఖున భారీ జన సందోహం నడుమ నామినేషన్లు దాఖలు చేశారు. దాంతో కొంతమంది రాజకీయంగా పసుపులేటిని ఎదుర్కోలేక ఆయన నామినేషన్లను విత్ డ్రా చేసుకుంటారంటూ ప్రచారం చేయడంతో పసుపులేటి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ అధికారులు పసుపులేటి సుధాకర్ నామినేషన్ ను ఆమోదించారు. ఈ సందర్భంగా పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ తనను రాజకీయంగా ఎదుర్కోలేక దుష్ప్రచారాలు పనికెట్టుకొని కొంతమంది నేతలు చేస్తున్నారని మండిపడ్డారు. తనతో నామినేషన్లు విత్ డ్రా చేపించే ధైర్యం ఎవరికీ లేదన్నారు. తాను ఒక బిసి నేతగా ప్రజల్లో నుంచివచ్చానని, ప్రజలే తన వెన్నంటి ఉండి తనను గెలిపిస్తారని తెలిపారు. ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో తాను గెలుస్తానని పసుపులేటి సుధాకర్ తెలిపారు.

మాట్లాడుతున్న పసుపులేటి సుధాకర్

సోమశిల హైలెవెల్ పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సోమశిల హై లెవెల్ కెనాల్ పనులను సత్వరమే పూర్తి చేస్తామని త్వరలో జరగనున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు వాగ్దానం చేయాలని ఆత్మకూరు రైతు సంఘం, ఎపి రైతు సంఘం నాయకులు మూలి వెంగయ్య, లక్కు కృష్ణ ప్రసాద్, కృష్ణమోహన్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని చెర్లో రమణారెడ్డి భవన్ సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉండే నాన్ డెల్టా ఆత్మకూరు, ఉదయగిరి సోమశిల హై లెవెల్ కెనాల్ ఒక వరప్రసాదిని లాంటిదన్నారు. ఇది సుమారుగా 20 సంవత్సరాల క్రితం రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్షలు అనేక పోరాటాల ఫలితంతో 2012లో కార్యరూపం దాల్చినట్లు తెలిపారు. సుమారుగా 9వేల ఎకరాలు ఆత్మకూరు మండలంలో ఆరు మండలాలు ఉదయగిరి మండలంలో దుత్తలూరు, వింజమూరు ఈ మండలాలకు ప్రధానమైందన్నారు. అయితే 2012లో ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చిన ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో దానికి కొంత నిధులు కేటాయించారన్నారు. హై లెవెల్ కెనాల్‌కు ప్రస్తుతం వైసిపి, తెలుగుదేశం పార్టీలు ఎలాంటి బడ్జెట్ కేటాయించలేదన్నారు. కాబట్టి ఈ ప్రాజెక్టు నత్త నడకన నడుస్తుందని, ప్రాజెక్టు పనులు కొంత మరొక చేపట్టిన ఆగిపోయి ఉన్నాయని, కానీ ఈ ప్రాజెక్టు ఏరియాకు వలసలు అరికట్టాలన్నా.. నీటిలో ఫ్లోరిన్ శాతం తగ్గించాలన్నా.. ఆరోగ్యకరమైన నీరు అందించాలన్నా.. ప్రాజెక్టు చాలా అవసరమైందన్నారు. అందువల్ల రాబోయే ప్రభుత్వాలైనా అవసరమైన నిధులు కేటాయించి సరైన పద్ధతిలో ఐదు సంవత్సరాల లోపల ఈ ప్రాజెక్టు పూర్తి చేసే రకంగా ప్రధాన పార్టీలను రైతులు చేసి వాగ్దానం చేయించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. రాబోయే ప్రభుత్వాలు గత ప్రభుత్వంలాగా కాకుండా ఈ హై లెవెల్ కెనాల్ పనులు రైతు సంఘం నాయకులు ఆశిస్తున్నారని తెలిపారు.

మాట్లాడుతున్న రైతుసంఘాల నాయకులు

మధ్యాహ్నానికే మద్యం షాపులు మూత

- అభ్యర్థుల రహస్య గిడ్డంగుల్లోకి సరుకు
- రెండింతలు పెరిగిన బెల్టు షాపుల వ్యాపారం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు శాసనసభ నియోజకవర్గంలో మందు బాబులు మద్యం కోసం కటకటలా డుతున్నారు. ఈ నియోజకవర్గంలో పదికి పైగా ప్రభుత్వం మద్యం దుకాణాలు ఉన్నాయి. వాటిలో మద్యం సీసాలే అందుబాటులోకి రావడం లేదు. వాస్తవానికి మద్యం దుకాణాలకు సక్రమంగానే సరుకు సరఫరా అవుతుంది. కాకపోతే శాసనసభ ఎన్నికల బరిలోకి దిగిన ప్రధాన పార్టీల అభ్యర్థుల మనుషులు మద్యం దుకాణంలోని సరుకు కొద్ది సేపట్లోనే అత్యధిక భాగం దొడ్డి దారిని కొనుగోలు చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ఒకరికో ఇద్దరికో పెద్ద మొత్తంలో మద్యం విక్రయించకూడదు. మద్యం దుకాణాల సిబ్బంది దండిగా మామూళ్లు పుచ్చుకుని ప్రధాన పార్టీల అభ్యర్థులకు అక్రమంగా మద్యం ఇస్తున్నారు. కేవలం 20 శాతం లోపు మద్యం మాత్రమే మందు భాయిలకు కౌంటర్లలో విక్రయిస్తున్నారు. దాంతో ప్రతిరోజూ మధ్యాహ్నం సమయానికే మద్యం దుకాణాలు మూతపడుతున్నాయి. ఎన్నికల కమిషన్ మద్యం అమ్మకాలపై అంక్షలు విధించడం వల్ల ఈ సమస్య వచ్చింది. గత సగటు విక్రయాల ఆధారంగా ఏ మద్యం దుకాణం రోజుకు ఎంత సేల్స్ విక్రయించాలో ఆంక్షలు విధించింది. రోజుకు 1,80,000 నుంచి రెండు లక్షల 60వేల రూపాయల వరకు మద్యం ఆయా దుకాణాలకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇచ్చింది. దీంతో ఆయా దుకాణాలు రోజువారి విక్రయాల లక్ష్యం పూర్తి కాగానే మూసివేస్తున్నారు. వాస్తవానికి మద్యం దుకాణాలు తెరిచిన ఒకటి రెండు గంటల్లోనే 80శాతం మద్యం సీసాలు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు విక్రయిస్తున్నారు. మిగిలిన 20 శాతం లో ఒక్క సీసా నైనా దక్కించు కుందామని మద్యం భాయిలు దుకాణాల వద్ద బాలు తీరుతున్నారు. ప్రతిరోజూ మధ్యాహ్నం రెండు గంటలపాటు మద్యం దుకాణాల వద్ద వందలాదిమంది మందు భాయిలు బారులు తీరుతున్నారు. వారిలో అతి కొద్ది మందికి మాత్రమే సీసాలు లభిస్తున్నాయి. మిగిలిన వారికి మండుటెండలో నిలవడం తప్ప మద్యం సీసా దొరకటం లేదు. మొత్తం మీద నియోజకవర్గంలోని అన్ని మద్యం దుకాణాలు ప్రతిరోజు మధ్యాహ్నం ఒంటిగంటకల్లా మూతపడుతున్నాయి. గ్రామాలలోని మద్యం బెల్టు షాపుల్లో మాత్రం సరుకు బాగానే దొరుకుతుంది. మద్యం దుకాణాల సిబ్బందికి బెల్టు షాపుల యజమానుల తో మామూళ్ల భందమే ఇందుకు కారణం. ప్రభుత్వ దుకాణాలు మధ్యాహ్నానికే మూతపడడం వల్ల బెల్ట్ షాపులో అమ్మకాలు వారం రోజులుగా రెండింతలు పెరిగాయి. కొంత సరుకు మద్యం దుకాణాల నుంచి అక్రమంగా కొనుగోలు చేసి అప్పటికి ప్రధాన పార్టీల అభ్యర్థులకు అవసరమైనంత మద్యం దొరకడం లేదు. దీంతో అభ్యర్థులు కొన్నిచోట్ల గ్రామాల్లోని ఓటర్లకు మద్యం మీరే కొనుక్కోండి అంటూ డబ్బు పంపిణీ చేస్తున్నారు.

మూత పడిన మద్యం షాపు

"సర్వే"పల్లి ఎవరిది..?

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ప్రధాన రాజకీయ పార్టీలు (వైసీపీ, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి) ప్రచారంలో రాకెట్ వేగంతో దూసుకుపోతు న్నాయి. ఈ మేరకు ఇరుపార్టీల కార్యకర్తలు, నాయకులు విజయం కోసం యుద్ధంలో సైనికుల్లా కదం తొక్కుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్‌ని నియోజక వర్గాల్లో దాదాపుగా ఇవే ప రిస్థితులు కనిపిస్తున్నా ప్రత్యేకించి అందరి దృష్టి సర్వేపల్లి నియోజక వ ర్గంపైనే ఉంది. రాజకీయ దిగ్గజాలు, మధ్యలో పచ్చగడ్డి వేస్తే భగ్గుమండే బద్ధ విరోధులు మంత్రి కాకాణి, మాజీ మంత్రి సోమిరెడ్డిల మధ్య నెలకొన్న పోరు అందుకు ముఖ్యకారణం. ఈ రసవత్తర పోరులో సర్వేపల్లి నియోజకవర్గం పీఠం ఎవరిని వరిస్తుందోనన్న ఉత్కంఠ, ఆసక్తి అటు రాజకీయ విశ్లేషకులు, ఇటు ప్రజల్లో నెలకొంది. ఇప్పటికే మంత్రి గోవర్ధన్ రెడ్డి చేతిలో రెండుసార్లు ఓటమిపాలైన మాజీ మంత్రి సోమిరెడ్డి ఈ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించి సర్వేపల్లి నియోజకవర్గంపై టీడీపీ జెండా ఎగురవేసి తన రాజకీయ ప్రత్యర్థి మంత్రి కాకాణిపై కసి తీర్చు కోవాలని రగిలి పోతుండగా, సోమిరెడ్డి ని మూడోసారి కూడా ఓడించి హ్యాట్రిక్ కొట్టి సర్వేపల్లి నియోజకవర్గం చరిత్రలో ఇప్పటి వరకు ఎవరూ సాధించని రికార్డ్ సొంతం చేసుకోవాల న్న పట్టుదలతో మంత్రి కాకాణి ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదే శం హవా బలంగా వీస్తున్న సమయంలో కూడా (2014 ఎన్నికల్లో) మంత్రి కాకాణి తన ప్రత్యర్థి మాజీ మంత్రి సోమిరెడ్డిపై 5 వేలపై చిలుకు మెజారిటీ సాధించడం గమనార్హం. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు ప్రతిపక్ష హోదాలోని ఎమ్మెల్యేలకు నియోజకవర్గాలను అ భివృద్ధి చేసే అవకాశాలు చాలా తక్కువ. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నిక ల్లో మెజారిటీ తగ్గడమో, లేదా ఓటమి చెందడం అనేది సహజం. అయి తే అందుకు భిన్నంగా 2019 ఎన్నిక ల్లో గోవర్ధన్ రెడ్డి 2014 ఎన్నికల్లో సాధించిన మెజారిటీని మించి దగ్గర దగ్గర మూడు రెట్లు అదనంగా అంటే 13 వేలపై చిలుకు మెజారిటీ సాధించి సర్వేపల్లి నియోజకవర్గంలో మరో మారు తన సత్తాను మంత్రి గోవర్ధన్ రెడ్డి చాటారు. మరో విశేషం ఏమిటంటే సర్వేపల్లి నియోజక వర్గంలోని ఐదు మండలాల్లోనూ మంత్రి కాకాణి మెజా రిటీ సాధించడం. 2019 ఎన్నికల్లో మండలాల వారీగా కాకాణి సాధించిన మెజారిటీలు ఇలా వు న్నాయి. ముత్తుకూ రు మండలంలో 5 వేలు, తోటపల్లిగూడూరు మండ లంలో 2,600, ముత్తుకూరు మండ లంలో 1,800, మనుబోలు మండ లంలో 1,500, వెంకటాచలం మండ లంలో 2 వేలు వంతున ఐదు మండ లాల్లోనూ ఉన్నాయి. ఈ నేపథ్యం లో 2024 ఎన్నికల్లో విజయం ఎవరిని వరిస్తుందోనని సర్వేపల్లి నియోజ కవర్గం ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది.



కాకాణి గోవర్ధన్‌రెడ్డి

సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

పలుచోట్ల వైసిపి ప్రచారం

ప్రజాశకి-ఎఎస్‌పేట : ప్రతిపక్ష పార్టీ ఇప్పటికే ఎన్నో మేనిఫెస్టోలో ప్రకటించినా పట్టించుకోని జనం జగనన్న మేనిఫెస్టో కోసం అతృతగా ఎదురుచూస్తున్నారని, జగనన్న మేనిఫెస్టోలో పెట్టారంటే తప్పక చేస్తారనే నమ్మకం ప్రజల్లో అంత బలంగా ఉందని, ఆయన సారథ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మేనిఫెస్టో సిద్ధం చేసి ప్రజలకు తెలియజేస్తున్నామని చెప్పిన ప్రతి హామీని నెరవేరుస్తామని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎఎస్‌పేట మండలం కొండమీదకొండూరు, తెల్లపాడు, అనుమసముద్రం, వేల్పులగుంట, కావలియడవల్లి గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలకు విచ్చేసిన ఎంఎల్ఎ మేకపాటికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మన స్వాగతం పలికారు. భారీ గజమాలలతో సత్కరించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డిని, ఎంఎల్ఎ అభ్యర్థిగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆనంతరం ప్రచారరథంపై నుండి ఎంఎల్ఎ మేకపాటి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలో పలువురు నాయకులు ప్రలోభాలకు గురై ఇతర పార్టీలోకి వెళ్లిపోయారని, దాంతో నిజమైన వైసిపి నాయకులు పార్టీలో ఉన్నారన్నారు. రానున్న రోజుల్లో తనను నమ్ముకుని ఉన్న ప్రతిఒక్క నాయకుడు, కార్యకర్తకు అండగా నిలుస్తానని, వారి అభ్యున్నతి కోసం క్రమిస్తానన్నారు. 2014లో ప్రజలు ఆయనకు సరైన చెప్పారని, అప్పట్లో ఆయనకు ఇచ్చిన ఓట్ల కంటే కొంచెం తక్కువ ఓట్లు వేయాలన్నారు.

మేకపాటి విక్రమ్‌రెడ్డికి ఘన స్వాగతం

ప్రజాశక్తి-సీతారామపురం : పేదల సంక్షేమమే జగనన్న ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్, సీతారామపురం బిట్ -1 ఎంపిటిసి, పిసి అల్లూరురాజు పేర్కొన్నారు. ఆయన శుక్రవారం సీతారామపురంలోని పడమటి వీధిలో నెల్లూరు వైసిపి ఎంపి అభ్యర్థి వేణుబాక విజయసాయిరెడ్డి, ఉదయగిరి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిల విజయానికి మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం ద్వారా ప్రతి పేదవాడు వైసిపిపై అత్యంత అభిమానం చూపుతున్నారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉదయగిరి ఎంఎల్ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డికి, ఎంపిగా విజయసాయిరెడ్డికి మద్దతుగా ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. విద్య వైద్యం మౌలిక సదుపాయాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి విద్యార్థులకు భవిష్యత్తును చూపాడన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో పులివెందుల తర్వాత ఉదయగిరి నియోజకవర్గం వైసిపికి అత్యధిక మెజారిటీ వచ్చిన నియోజకవర్గంగా నిలుస్తుదని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఆకుల వెంకటయ్య, శ్రీనివాసులు, పిడుగు వెంకటసుబ్బయ్య, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండలం మురగళ్ల గ్రామంలో ఎంఎల్ఎ మేకపాటి విక్రం రెడ్డి, ఎంపి విజయసాయి రెడ్డికి మద్దతుగా జెడ్‌పిటిసి ప్రసన్న లక్ష్మి, రూరల్ సిపి నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సంక్షేమ ఫలాలు అందుకుంటున్న పేదలు, అవ్వాతాతలు, మహిళలు వైసిపి వైపే ఉన్నారని మళ్లీ కూడా వైసిపిదే అధికారం అని, రాబోయే రాబోయే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో సర్పంచులు పువ్వాడి హరిత, సతీష్ నాయుడు, వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ రవికుమార్ రెడ్డి, వైసిపి నాయకులు రమేష్ నాయుడు, పువ్వాడి శ్రీనివాసులు నాయుడు, తోడేటి అశోక్, జిల్లా వైసిపి ప్రచార కార్యదర్శి ఎర్రగుంట పెంచలయ్య, మహిళా నాయకులు భాగమ్మ, అయేషా, నాయకులు, తదితరులున్నారు.

పలుచోట్ల టిడిపి ప్రచారం

కావలిలో..

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని 28, 30 వార్డులలో శుక్రవారం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు. వార్డులోని ప్రజలతో మమేకమైనారు. వార్డులలో పర్యటించి పలువురు నాయకులతో సమావేశం నిర్వహించారు. వార్డులో నడుచుకుంటూ వెళ్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక కలుగోళమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలన నడుస్తుందని, ఆ పాలనను అంతమొందించడానికి కేంద్రంలోని మోడీ, టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూటమిగా ఏర్పడ్డారని తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని, జూన్ 10 – 15 మధ్య చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని తెలిపారు. కావలి పట్టణంలోని తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామన్నారు. కావలి నియోజకవర్గంలో పరిశ్రమలు వచ్చేలా కృషి చేస్తామని, యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, పోతుగంటి అలేఖ్య, గాధంశెట్టి వేణుగోపాల్, పవన్, గాధంశెట్టి రవి, ఎన్.సురేష్, వైభవ్ సురేష్, గంగు చంద్రశేఖర్, ఎక్కల సురేష్, రాజా సుబ్బారావు, పసుపులేటి శ్రీను, మునగ మురళి, పెసల పవన్, గుంజి సురేష్, బిజెపి నాయకులు కందుకూరి సత్యనారాయణ, సివిసి సత్యం, గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, స్థానిక వార్డు నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని అప్పసముద్రం గ్రామంలోని మసీదుపల్లి నడింపల్లి గ్రామాలలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది మసీదుపల్లిలో యాదవులు చెంచలబాబు యాదవ్‌కు గొర్రె పిల్లను బహూకరించి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనతల వారికి తెలిసిన పార్టీ అండగా ఉంటుందని కాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపిస్తేనే పేద వర్గాలకు అన్ని రంగాలలో మేలు జరుగుతుందని తెలియజేశారు. కావున తెలుగుదేశం పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, ఉదయగిరి టిడిపి అభ్యర్థిగా కాకర్ల సురేష్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న యాదవ్, మాజీ ఎంపిటిసి రమణయ్య యాదవ్, మహిళా నాయకురాలు కాకర్ల రుక్మిణి, కృష్ణారెడ్డి, లక్ష్మయ్య, భాస్కర్ రెడ్డి, కాకు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, మాలకొండయ్య, బాలకృష్ణ యాదవ్, మా బాషా, కాంతారావు, సుబ్బారావు పాల్గొన్నారు.

ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే నియోజకవర్గ ప్రజలందరూ ఆలోచించి ఆనం రామ నారాయణ రెడ్డిని ఆదరించి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆనం రంగమయూర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చల్లా రవికుమార్ రెడ్డి, వైస్‌చైర్మన్ షేక్ సర్దార్ తదితరులున్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న కాకర్ల సురేష్

ప్రజాశక్తి-కొండాపురం

అభివృద్ధి, సంక్షేమం కావాలంటే టిడిపిని గెలిపించి సహకరించాలని ఉదయగిరి నియోజకవర్గం టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ అన్నారు. శుక్రవారం ఆయన కొమ్మి, సత్యవోలు పంచాయతీలలో కుంకువారిపాలెం నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. స్థానిక మహాలక్ష్మి అమ్మ వారి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన ఆయనకు టిడిపి శ్రేణులు గుర్రంపై ఊరేగిస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో ఉదయగిరి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరిగాయని, ఆ తర్వాత గడిచిన ఐదేళ్లలో ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదని అన్నారు తిరిగి మళ్లీ గ్రామాలలో అభివృద్ధి జరగాలన్న సంక్షేమ పథకాలు ప్రతిఒక్క పేదవాడికి అందాలన్నా.. టిడిపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ ఆలోచించి ఓటు వేయాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు ఉద్యోగ అవకాశాలు లేక యువత నిరుద్యోగులుగా మిగిలిపోయారని తెలిపారు. ఉద్యోగ అవకాశాలు రావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. అంతేకాకుండా సూపర్ సిక్స్ పథకాలతో మహిళలకు రైతులకు చదువుకున్న విద్యార్థులకు ఎంతో లాభం చేకూరాలన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎటువంటి ఉద్యోగ నియామకాలు జరగలేదని, పీజీలు డిగ్రీలు చదివిన విద్యార్థులకు వలంటీర్ల పేరుతో వారిని వంచన చేశాడని తెలిపారు. అంతేకాకుండా ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన జీతభత్యాలు కూడా సరిగా ఇవ్వడం లేదని రానున్న ఎన్నికల్లో నిరుద్యోగులు విద్యార్థులు ఉద్యోగస్తులు అందరూ ఏకమై జగన్మోహన్ రెడ్డి బుద్ధి చెప్పాలన్నారు. పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, తనను సైకిల్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆయన సతీమణి కాకర్ల ప్రవీణ, మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి, మేకపాటి శాంత కుమారి, చెరుకూరి వెంకటాద్రి, గంటా లక్ష్మీ నరసింహులు, బొట్లకుంట హరిబాబు, ఏరవ కృష్ణయ్య, గద్దె రాగయ్య, యువత ప్రధాన కార్యదర్శి గద్దె రామకృష్ణ, గంజాం రాఘవేంద్ర, కుంకు మోహన్ రావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 530పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా వీటిలో 459పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్థులు కొనుగోలు చేశారనివేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 70పొగాకు బేళ్లను తిరస్కరించారన్నారు. వీటిలో ఎన్ఎస్ 44ఎన్ బి25సిఆర్ 01ఉన్నాయని, అధిక బరువుతో ఉన్న 01పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారని తెలిపారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.289కాగా కనిష్ఠ ధర రూ.218, సగటు ధర రూ.256.88 నమోదు కాగా, వేలంలో 16మంది కంపెనీ వ్యాపారస్థులు పాల్గొన్నారన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిడిఒ వెంకట కృష్ణకుమారి

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో ఎంపిడిఒ తోట వెంకట కృష్ణకుమారి శుక్రవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండలు మండిపోతునడంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు కోసం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆమె అన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని వివిధ పనులు నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలు అధికారులు సిబ్బంది కోసం చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. తొలుత ఆమె చేతుల మీదగా సిబ్బందికి ప్రజలకు మజ్జిగను అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఒ సాహువుద్దీన్, పంచాయతీరాజ్ ఎఇ నందకిషోర్, ఉపాధి హామీ పథకం ఎపిఒ ఖాన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పాలిటెక్నికల్ ప్రవేశ పరీక్ష శనివారం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్, గవర్నమెంట్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలియజేశారు. పరీక్ష రాస్తున్న విద్యార్థులు తమకు కేటాయించిన వెళ్లే క్రమంలో హాల్ టికెట్, పెన్సిల్, రబ్బరు, బాల్ పాయింట్ పెన్నులు తెచ్చుకోవాలన్నారు. ఉదయం 11 గంటల తరువాత పరీక్ష హాల్లోకి అనుమతించబడదు కాబట్టి పరీక్షా కేంద్రానికి ఉదయం9:30 నిమిషాలకు చేరుకోవాలని తెలియజేశారు.

మార్పు కోసం ప్రజల చూపు..

ప్రజాశక్తి-కావలి రూరల్

ఐదేళ్ల జగన్ పాలనతో విసిగిపోయిన ప్రజలు నారా చంద్రబాబు నాయుడి పాలన కోసం ఎదురు చూస్తున్నారని కావలి నియోజకవర్గ టిడిపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని చెంచుగానిపాలెం, చెన్నాయపాలెంలో శుక్రవారం కూటమి నాయకులు, కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులతో గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ప్రచార కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. అధికారంలోకి రాగానే గ్రామ సమస్యలు అన్నీ పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల సైకో జగన్ పాలనతో విసిగి వేశారిన ప్రజలు చంద్రబాబు నాయకత్వంలోని టిడిపి వైపు చూస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించిన జగన్‌రెడ్డి తన కుటుంబంలోనే నెగ్గలేక, చెల్లెళ్లు అడిగే ప్రశ్నలకు బదులివ్వలేక నీళ్లు నములుతున్నాడని ఎద్దేవా చేశారు. వైసిపికి ఓటేస్తే విధ్వంసమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ రాష్ట్ర భవిష్యత్తును గురించి ఆలోచించాలని పిలుపునిచ్చారు. టిడిపి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ఆంధ్ర రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని ఆరోపించారు. వైసిపి పాలనలో సామాన్య ప్రజలకు రక్షణ లేదన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే విధ్వంసానికి ఓటు వేసినట్లేనని అన్నారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి చేసే టిడిపిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. జగన్ రెడ్డి గత ఎన్నికల్లో కోడి కత్తి డ్రామా ఆడారని, ఇప్పుడు రాయితో కొట్టారని డ్రామా ఆడుతున్నారన్నారు. గత ఐదేళ్లుగా వైసిపిలో అరాచకాలు శృతి మించాయన్నారు. ఒక్క అవకాశం కల్పిస్తే కావలి నియోజకవర్గంలో పరిశ్రమలు తీసుకొని వచ్చి యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తానని హామీనిచ్చారు. కావలి ఎంఎల్ఎ అరాచకాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఒక్క అవకాశం ఇచ్చి భారీ మెజారిటీతో ఎంఎల్ఎగా తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, బిజెపి మండల అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, జనసేన మండలం అధ్యక్షులు తిరుపతి స్వామి, టిడిపి నాయకులు నాయుడు రాంప్రసాద్, నాసిన జాలారావు, పోసిన శ్రీనివాసులు, దద్దాల ప్రభాకర్, తాతా హరిబాబు, పర్రి రమణయ్య, దద్దాల రామకృష్ణ, కోసూరి గోపాల్, బండ్ల రవీంద్ర, దద్దాల వెంకటస్వామి, జ్యోతి వేణు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్యక్రిష్ణారెడ్డి

రూ.45 వేలు వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పొన్నగంటి మాధవి ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు, సహృదయ ఫౌండేషన్ (యు.ఎస్.ఎ) సురేష్, శ్రీనివాస్ రావుల సహాయ, సహకారాలతో కావలి పట్టణంలో నివసిస్తున్న నిరుపేదలు కాసారపు మాలాశ్రీ, హేమంత్‌ల కుమారుడు చిరంజీవి అనారోగ్య పరిస్థితిలో చెన్నై వైద్యులు ఆపరేషన్ అవసరమని, వారి సూచనలు మేరకు రూ.45వేలు అందజేశారు. ముఖ్యఅతిథులు, కావలిలో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా చేతులమీదగా, పొన్నగంటి మాధవి చిరంజీవి (బాబు) తల్లి మాలాశ్రీకి శుక్రవారం అందజేశారు. ఖాదర్‌బాషా ప్రసంగిస్తూ క్లిష్టపరిస్థితిలో మాధవి కృషితో వెంటనే స్పందించి, రూ.45వేలు ఆర్థిక సహాయ, సహకారం అందించిన, సహృదయులు, ప్రేమమూర్తులు, సహృదయ ఫౌండేషన్ చైర్మన్ బిందు తాడివాకకి, వారి టీంసభ్యులకు సురేష్, శ్రీనివాస్‌కి శ్రీసాయి చారిటబుల్ ట్రస్ట్అధ్యక్షులు మాధవి తరపున, హృదయ పూర్వక ధన్యవాదాలు, అభినందనలు తెలుపుతున్నానన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవి, సభ్యులు పాల్గొన్నారు.

మహిళకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని ఇర్లపాడు గ్రామానికి చెందిన కుంభగిరి పోలమ్మ ప్రమాదవశాస్తూ జారిపడి కాలు విరిగి మంచానికే పరిమితం అయింది. సమాచారం తెలుసుకున్న మండల సచివాలయ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి ఆమె ఇంటికి వెళ్లి ప్రమాదం ఎలా జరిగిందో వివరాలను అడిగితెలుసుకొని రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. సహాయ సహకారాలు అందించిన జెసిఎస్ కన్వీనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, బొర్రా ఓబుల్ రెడ్డి, గుద్దుగుంట జయరామిరెడ్డి పలువురు నాయకులు ఉన్నారు.

ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రభుత్వ సాయం

ప్రజాశక్తి-ఉదయగిరి

వైసిపి ప్రభుత్వం ఎస్‌సి ఎస్‌టిలకు ఎంతో సహాయ సహకారాలు అందించిందని ప్రస్తుతం జరగనున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి కాదని, ప్రతిపక్షాలకు ఓట్లు వేసి తమ ఉరిని తామే వేసుకోవాలా అంటూ దళిత క్రైస్తవ మహాసభ అధ్యక్షులు కలివెల ఎలిషా కుమార్ ప్రశ్నించారు. పట్టణంలోని స్థానిక వైసిపి కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర ఎస్‌సి ఎస్‌టి కమిటీ చైర్మన్ కాకి శ్రీనివాసులు టిడిపికే తమ మద్దతు అని మాట్లాడడం చాలా బాధాకరమని, దళితులకు ఏదైనా న్యాయం జరిగిందంటే అది ఒక వైసిపి ప్రభుత్వంలోనేనని కొంచెం ఆలోచించుకొని మాట్లాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని హితవు పలికారు. తెలుగుదేశం జనసేన బిజెపిలకు ఓటు వేస్తే రాజ్యాంగాన్ని మార్చటంతో పాటు దివంగత నేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లిం మైనార్టీలకు కల్పించిన నాలుగు శాతం రిజర్వేషన్ కూడా రద్దు చేస్తామని తెలుగుదేశం పార్టీ జనసేన ఖండించకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాలతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. చంద్రబాబు జన్మభూమి కమిటీలు పెట్టి బడుగు బలహీన వర్గాలను నడ్డి విరిచారన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని విమర్శించిన కాకి శ్రీనివాసులు పార్టీ మారిన అనంతరం మేకపాటి కుటుంబం చేసిన అభివృద్ధిని మర్చిపోయి విజయసాయి రెడ్డిపై విమర్శించడం నామినేట్ పదవులు ఇవ్వలేదని పార్టీ మారడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికలలో దళిత క్రిస్టియన్ ముస్లిం మైనార్టీలు వారంతా మూడు పార్టీలను బంగాళాఖాతంలో కలిపి వైసిపి అభ్యర్థులైన విజయసాయిరెడ్డిని, మేకపాటి రాజగోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, వైసిపి ఎంపిటిసిలు గొల్లపల్లి తిరుపతయ్య, సుభహాన్ క్రిస్టియన్ మైనార్టీ నాయకులు అశోక్, మహిళ నాయకురాలు తాతపూడి సురేఖ, బేబీ, వైసిపి నాయకులు ఆక్కుల రెడ్డి, పెంచలయ్య, ఏడుకొండలు, సురేష్, సత్యపాల్, మునీర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

వైసిపిలోకి 50 కుటుంబాలు

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని 3వ వార్డులో వైసిపి వార్డు ఇన్‌ఛార్జ్ మండలి కృష్ణారావు ఆధ్వర్యంలో టిడిపికి చెందిన సయ్యద్ కాలీషా (52వ వార్డు బూత్ ఎజెంట్), షేక్ గయాజ్, షేక్ తజుముల్, షేక్ రబ్బానీతో పాటు 50 టిడిపి కుటుంబాలు ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సమక్షంలో శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపిలో కొత్తగా వచ్చిన అభ్యర్థి ప్రవర్తన సరిగ్గా లేక పోవడంతో వైసిపిలోకి రావడం జరిగిందన్నారు. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తమని ఆకర్షించాయ న్నారు. ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి మంచి మనసున్న వ్యక్తి ఆయనతో ఉండాలని ఆయన గెలిపించు కుంటే మనకి భవిష్యత్తు ఉంటుందని నేడు మళ్లీ వైసిపిలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇకనుంచి తన వంతుగా పార్టీ బలోపేతానికి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గెలుపుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని వారు తెలిపారు. తమ వార్డులలో ఎంఎల్ఎకు భారీ మెజార్టీ తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో 3వ వార్డు నాయకులు నాయబ్, రసూల్, షఫీ, శివరామిరెడ్డి, షాలీ, ముస్తాక్, పద్మ నాభరెడ్డి, బాబు బాయ్ (ట్రాక్టర్), రాజా, తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : పట్టణంలోని సినిమా హాల్ సెంటర్‌లో యువనాయకులు మేకపాటి అభినవ్ రెడ్డి సమక్షంలో శుక్రవారం సుమారు 50 కుటుంబాలు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గం వైసిపి యువ నాయకులు మేకపాటి అభినవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారిని కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లిములపై తమ కుటుంబం అనేక అనుభవం కలిగి ఉందని, మీ మద్దతు మకుండాలని కోరారు. కుల మతాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాలు ప్రతిఒక్కరూ లబ్ధి పొందాలన్నా మరెన్నో సంక్షేమ ఫలాలు అందాలన్నా రాష్ట్రం మరింత సుభిక్షంగా ముందుకు సాగాలన్నా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని వివరించారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డిని, నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ ఎస్దాని, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, మండల కోఆప్షన్ సభ్యులు సుభాని, నాయకులు వెల్డింగ్ బాబు, ఏడుకొండలు, తదితరులున్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం 4వ వార్డుకు చెందిన వైసిపి నాయకులు ఉప్పాల విజయ్, మండే ప్రసాద్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. శుక్రవారం కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎన్‌డిఎ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పోతుగంటి అలేఖ్య, పోతుగంటి శ్రీకాంత్, వార్డు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.కావలి పట్టణం 6వ వార్డుకు చెందిన కోరా తిరుపతి, 4వ వార్డుకు చెందిన ఉప్పాల కార్తీక్ తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. గురువారం వైసిపిలో చేరగా శుక్రవారం తెలుగుదేశం పార్టీలో తిరిగి చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎన్‌డిఎ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వీరికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తాము ఎప్పటికీ తెలుగుదేశం పార్టీనే అని అన్నారు. క్రిష్ణారెడ్డి పై అభిమానంతో గుండెలపై వేసుకున్న పచ్చబొట్టును ఈ సందర్భంగా కార్తీక్ చూపారు. కావలి పట్టణ 35వ వార్డుకు చెందిన వైసిపి కీలక నేత షేక్ సుల్తాన్ శుక్రవారం వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. గుంజి ప్రసన్న కుమార్, డేగా చంద్ర, బాలు యాదవ్ ఆధ్వర్యంలో కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సుల్తాన్ తెలుగుదేశం పార్టీలో చేరారు. కావ్య క్రిష్ణారెడ్డి ఆయనకు కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.

కావ్యక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

కావలి మండలం తుమ్మల పంట పల్లిపాలెంకు చెందిన 30 కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. శుక్రవారం కావలి టిడిపి కార్యాలయంలో కావలి మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మస్తాన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అప్పాడి రమణయ్య, అయ్యల హరిబాబు, తదితర 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో తుమ్మలపెంట రోడ్డును వేయలేక పోయారని విమర్శించారు. మత్స్యకారులకు అందవలసిన పథకాలు ఏ ఒక్కటి కూడా అందలేదన్నారు. కావ్య క్రిష్ణారెడ్డిపై నమ్మకం మీద తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి-ఉలవపాడు

ఎన్నికల్లో వామపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి పార్లమెంటరీ అభ్యర్థి కొప్పోలు రాజు విజ్ఞప్తి చేశారు. ఉలవపాడులో సిపిఎం, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఉలవపాడు మండల కేంద్రంలోని రిజర్వ్ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ముద్రించిన గ్యారెంటీ కార్డులను ప్రజలకు పంపిణీ చేస్తూ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాల్సిన అవసరం ఏంటో సవివరంగా ప్రజలకు వివరిస్తూ వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎన్నికల సభ జరిగింది. ఈ సభకు సిపిఎం ఉలవపాడు మండల కార్యదర్శి జీవీబీ కుమార్ అధ్యక్షత వహించారు.సభలో నెల్లూరు పార్లమెంటరీ కాంగ్రెస్ అభ్యర్థి కొప్పోలు రాజు, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సయ్యద్ గౌస్ మొహిద్దిన్, కాంగ్రెస్ ప్రకాశం జిల్లా నాయకులు శ్రీపతి ప్రకాశం , సిపిఎం కందుకూరు నియోజకవర్గం జి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సతీష్ తదితరులు మాట్లాడారు. రాహుల్ గాంధీ భారత ప్రధాని కావాలని దేశం యావత్తు చూస్తున్నారని ఇప్పటికే కన్యాకుమారి టు కాశ్మీరు అని జూడోయాత్ర నిర్వహించారని పేర్కొన్నారు.10 సంవత్సరాల బిజెపి పాలనలో అణగారిన దళిత,మైనార్టీ వర్గాలకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, గిరిజన హక్కుల చట్టం లాంటివి తీసుకురావడంలో తన పాత్ర చాలా కీలకంగా ఉందన్నారు. పేద వ్యవసాయ కార్మికులకు తాను డిజైన్ చేసిన చట్టాలు కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ఎంతో ఆసరాగా ఉన్నాయని అందుకే ఆత్మ సంతృప్తి కూడా ఉందని తెలిపారు.కషితోపాటు, వామపక్షాల పోరాటాలు, వారి కృషి దళిత గిరిజనులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. ప్రజలకు రక్షణగా నిలబడే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు నేడు ఎంత ఆవశ్యకమని తెలిపారు. అందుకే సిపిఎం, సిపిఐ,విసికె ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ లు కలిపి ఇండియా బ్లాక్‌గా ఏర్పడి పోటీ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని, హస్తం గుర్తుపై మీ ఓట్లు వేయాలని కోరారు. కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సయ్యద్ గౌస్ మొహిద్దిన్ మాట్లాడుతూ తాను ఉలవపాడు వాసినని, ఓటు అడిగే హక్కు ఉందన్నారు. ఎస్ఆర్ఎం విద్యాసంస్థలను నెలకొల్పి ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యను అందించడంలో తాను కృషి చేశానని, ముస్లిం మైనార్టీల హక్కులు రక్షించడంలో, సహాయ కార్యక్రమాల ద్వారా వారికి తోడ్పడి ,వారిని అభివృద్ధి చేయటానికి తాను ప్రయత్నిస్తున్నానన్నారు. శాసనసభ్యుడుగా గెలిపించి తనకు అవకాశం కల్పించినట్లయితే దళిత గిరిజన మైనార్టీ వర్గాలకు విధేయుడుగా ఉంటానని తెలిపారు. అందుకే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. సభకు ముందుగా ఉలవపాడు నడిబొడ్డులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, జోహార్లు అర్పించి కాంగ్రెస్ ,సిపిఎంల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్త చింతనబోయిన నరేష్, కాంగ్రెస్ ఉలవపాడు మండల అధ్యక్షులు సయ్యద్ చాంద్ బాషా, సిపిఎం ఉలవపాడు మండల నాయకులు ఎస్ డి గౌస్ బాషా, కొమరగిరి వెంకటేశ్వర్లు, పొట్లూరు రవి ఏలూరి. నాగార్జున, మల్లవరపు లలిత కుమారి తో పాటు నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ సి హెచ్. నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి కె.రాజు

దాడి కేసులో నలుగురికి జైలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

తోటపల్లిగూడూరు పోలీసులు పెట్టిన ఓ దాడి కేసులో నేరం రుజువు కా వడంతో రైల్వే కోర్టు న్యాయమూర్తి వినోద్ నలుగురు ముద్దాయిలకు జై లు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు వెలువరించారు. ఈ కేసుకు సంబంధించి ఎస్ఐ జంపాని కుమార్ తెలిపిన మేరకు వివరాలిలా వున్నాయి. మండలంలోని నరుకూరు గ్రామానికి చెందిన షేక్. ఖాజాపై 2018 వ సంవత్సరంలో అదే గ్రామానికి చెందిన నాసిన శశి కుమార్ మరో నలుగురితో కలసి దాడికి పాల్పడ్డాడు. బాధితు డు షేక్ ఖాజా ఇచ్చిన ఫిర్యాదు మేరకు తోటపల్లి గూడూరు పోలీసులు నలుగురు వ్య క్తులపై కోర్టులో కేసు నమోదు చే శారు. ఈ మేరకు సెక్షన్ కింద కోర్టు కేసు స్వీకరించడం జరి గింది. కేసును రైల్వే కోర్టు న్యాయమూర్తి పి.వినోద్ వి చారిం చారు. విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో ఏ1 ముద్దాయికి ఒక సంవత్సరం జైలు శిక్ష, 2 వేలు రూపాయలు జరిమానా, ఏ2 నుంచి ఏ4 వరకు ముద్దాయిలకు నెల రోజులు జైలు శిక్ష, 200 రూపాయలు జరిమానా, ఏ5 ముద్దా యికి 2 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. దాడి ఘటనలో నిందితులపై పెట్టిన కేసు లో నేరం రుజువు కావడంతో పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు. ప్రాసిక్యూషన్ తరపున కేసును ఎపిపి బి. లీలా కుమారి వాదించారు.

మాట్లాడుతున్న మంత్రి కాకాణి కుమార్తె పూజిత

'కాకాణి' పూజిత ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని కసుమూరు గ్రామంలో కాకాణి పూజిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి తన తండ్రి గారైన కాకాణి గోవర్ధన్ రెడ్డి, సిఎం జగన్మోహన్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇంటికి వెళ్ళినప్పుడు ప్రతి ఒక్కరూ కూడా జగన్మోహన్ రెడ్డి ఇచ్చినటువంటి సంక్షేమం పథకాలు అందింది అని గట్టిగా చెబుతున్నాని తెలిపారు.కరోనా సమయంలో తండ్రి చేసిన పనితీరు ఎవరితో పోల్చలేమన్నారు.

ప్రచారంలో సివి శేషారెడ్డి

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని ఎగువమిట్ట గ్రామంలో శుక్రవారం సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే సివి శేషారెడ్డి ఎన్నికల ప్రచార నిర్వహించారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి మే 13న జరిగే ఎన్నికలలో సోమిరెడ్డిని ఆదరించి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

నల్లపురెడ్డి 'ప్రసన్న' అక్రమార్కుడు

ప్రజాశక్తి-కోవూరు

ఐదేళ్ల వ్యవధిలో ఎంఎల్ఎ నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వెయ్యి కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించారని కోవూరు ఎన్‌డిఎ కూటమి అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆరోపించారు. టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డితో కలిసి కొడవలూరు మండలం, మిక్కిలింపేట ఎన్టీఆర్ నగర్ ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొడవలూరు మండలంలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరిగిన ప్రదేశానికి వెళ్లి స్వయంగా పరిశీలించారు. ప్రసన్న అక్రమంగా దోచుకున్న రూ.1000 కోట్లల్లో 5 శాతం ప్రజా ప్రయోజనాల కోసం ఖర్చు పెట్టి ఉన్నా నియోజక వర్గంలో తాగునీటి సమస్య తీర్చేయ వచ్చన్నారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని గొప్పలు చెప్పుకునే ప్రసన్న రెడ్డి పాలనలో చాలా గ్రామాల్లో ఎవరైనా చనిపోతే పూడ్చి పెట్టడానికి శ్మశానం కూడా లేని దుస్థితి ఒక్క కోవూరు నియోజకవర్గంలోనే ఉందన్నారు. తానడిగే ప్రశ్నలకు ప్రసన్న సమాధానం చెప్పలేక నిరాధార వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతున్నా డన్నారు. స్త్రీని గౌరవిచడం చేతకాని ప్రసన్న కుమార్ రెడ్డికి కనీస నైతిక విలువలు లేవన్నారు. అవినీతి చక్రవర్తిగా ఖ్యాతి గడించిన ప్రసన్నను సాగనంపాలని కోరారు. మీరందరు సైకిల్ గుర్తు పై ఓట్లేసి ఎమ్మెల్యేగా తనను నెల్లూరు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ అమరేందర్ రెడ్డి, కోడూరు విజయకుమార్ రెడ్డి, సర్పంచి బుజ్జి రెడ్డి, పర్రి సుందరయ్య, బద్దిపూడి సూర్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధురాలితో మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

మాట్లాడుతున్న సోమిరెడ్డి కుమార్తె సింధురెడ్డి

సోమిరెడ్డి కుమార్తె ప్రచారం

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని గుడ్లూరువారిపాలెం గ్రామ ప్రజలు సోమిరెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారానికి వచ్చిన సోమిరెడ్డి కుమార్తె డాక్టర్ సోమిరెడ్డి సింధు రెడ్డికి ఆపూర్వస్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సోమిరెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఆమె మాట్లాడుతూ ఏ గ్రామానికి వెళ్లి న సోమిరెడ్డి చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయన్నారు. గ్రామాల్లో సోమిరెడ్డికి, ఆయనకు మద్దతుగా, వెళ్లే తమకు ప్రజలనుంచి విశేష ఆదరణ, ఆత్మీయత చూస్తుంటే సోమిరెడ్డికి భారీ మెజారిటీ ఖాయమనిపిస్తుందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో సోమిరెడ్డిని ఆదరించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రావూరి రాధాకృష్ణ నాయుడు, ఈపూరు మురళీధర్ రెడ్డి, ఈపూరు సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, దువ్వూరు లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

అన్ని రంగాలనూ అభివృద్ధి చేశారు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వ ు ు ఖ్య వ ు ం (తి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాలనూ అభివృద్ధి చేశారని ఇడుబుల్ ఆయిల్ అసోసియేషన్‌రాష్ట్ర అధ్యక్షులు, వైసిపి నగర అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచల రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధిని రాష్ట్రంలో సిఎం చేసి చూపించారన్నారు. కొం దరు కావాలనే అభివృద్ధి లేదని ప్రచారం చేస్తున్నారన్నారు. మూడేళ్లలో వ్యవసాయ రంగాన్ని ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. 3.46 లక్షల కోట్లు తీసుకొచ్చి పారిశ్రామిక అభివృద్ధిచేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఏ పరిశ్రమ రాలేదని, ప్రస్తుతం పరిశ్రమలు పెద్ద ఎత్తున వచ్చాయన్నారు. 2.36 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. అమ్మ ఒడితోపాటు పిల్లల చదువుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ 80 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి కన్నా జగన మోహన రెడ్డి ఎక్కువ అభివృద్ధిచేశారని పార్లమెంట్ నివేదికలు చెప్పాయన్నారు. సంక్షేమం, అభివృద్ధిని చేసి చూపించారన్నారు. వైద్య రంగంలోనూ మార్పులు తీసుకొచ్చారని, ఐదు మెడికల్ కాలేజ్‌లు నిర్మించారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఎంతో చేశారన్నారు. ఏపిని అన్ని రంగాల్లో మొదటి స్థానంలో సిఎం నిలబెట్టారన్నారు. 14 సంవత్సరాల కాలలో చంద్రబాబునాయుడు ఏం చేశారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దాసా లక్ష్మీ నారాయణ, సింహపురి వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీరామ్ సురేష్ , మంచికంటి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు : నెల్లూరు

I.A.No.328/2023

I.A.No.832/2017

O.S.No.206/2010

కొండ్రెడ్డి సుశీలమ్మ ... పిటిషనరు / 7వ ప్రతివాది

Vs

1. మన్నెమాల శైలజ,
మరియు ఇతరులు ... రెస్పాండెంట్లు

దావానోటీసు

9. **సిద్దారెడ్డి కామేశ్వరమ్మ,** భర్త లేట్ **రాఘవరెడ్డి**
10. **సిద్దారెడ్డి హరిప్రసాదు,** తండ్రి లేట్ **రాఘవరెడ్డి**
11. **సిద్దారెడ్డి గీత,** తండ్రి లేట్ **రాఘవరెడ్డి**
12. **సిద్దారెడ్డి విజయ,** తండ్రి లేట్ **రాఘవరెడ్డి**

9 నుండి 12 వరకు అందరు నివాసము, డోర్ నెం. 24-19-302/1, క్రిష్ణ బలిజవీధి, శాంతినగర్, కావలి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పైనంబరు కేసు పార్టీషన్ ఫైనల్ డిక్రీకిగాను వేసివున్నందున, రాఘవరెడ్డి గారి వారసులుగా పై తెలిపిన 9 నుండి 12 వారలను దావాకి పార్టీలుగా చేయుటకు పిటిషను వేసివున్నందున సదరు 9 నుండి 12 వారలకు నోటీసు నిమిత్తము **తే14-05-2024** దిన వాయిదా వేసివున్నందున సదరు వ్యక్తులు ఆదినము **ఉదయము 10.30 గం॥లకు** పైన తెలిపిన కోర్టులో స్వయముగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై సంజాయిషీ చెప్పుకొనని ఎడల వారి పరోక్షములో కేసు తీర్మానించబడును.

నెల్లూరు.
తేది: 25-04-2024

ఇట్లు
ఆర్. సత్యనారాయణ
పిటిషనరు తరపు లాయరు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న వైసిపి నేతలు తలశిల రఘురామ్, బుర్రా

28న కందుకూరుకు జగన్ రాక

ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు : సిఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం భాగంగా ఈనెల 28న కందుకూరు రానున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వైసిపి రాష్ట్ర కార్యదర్శి, సిఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ తలశిల రఘురాం, కందుకూరు వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ఎఎంసి వద్ద హెలీప్యాడ్ ప్రాంతాన్ని, కందుకూరు ఏరియా హాస్పిటల్ సర్కిల్ వద్ద బహిరంగ సభ ప్రాంతాన్ని పరిశీలించి ఫైనల్ చేశారు. 28 తేదీన మధ్యాహ్నం 3 గంటలకు సిఎం కందుకూరు వచ్చి నిర్వమించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు.

మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ

దళారుల మాటలు నమ్మొద్దు : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా మెడికల్ బోర్డు సమావేశం (సరోగసి) సమావేశం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతాన లేమితో బాధపడుతూ వివిధ పద్ధతులు ఆచరించి విఫలమై సరోగసి పద్ధతి ద్వారా సంతానం పొందేందుకు జిల్లా మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న దంపతుల విన్నపాలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. సంతానం కోసం దంపతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. సరోగసి చట్టం నియ మనిబంధనలకు లోబడి అనుమతులు పొంది వైద్యశాలల్లో చికిత్సలు చేయించుకోవాలని సూచించారు.. ఎటువంటి సందేహాలు వచ్చినా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.కమిటీ సభ్యులు డాక్టరు గీతాలక్ష్మి, పిడియాట్రిషయన్ డాక్టర్ సర్దార్ సుల్తానా, డిమో బి.శ్రీనివాసరావు, డిప్యూటి డెమో కె.కనకరత్నం పాల్గొన్నారు

విపిఆర్ నామినేషన్ తిరస్కరించాలి

వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం, జనసేన,బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దాఖలు చేసిన నామినేషన్ అఫిడవిట్‌లో ఆయన ఆస్తులన్నీ చూపలేదని, ఆయన నామి నేషన్ తిరస్కరించాలని వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణకు పిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడి యాతో మాట్లాడుతూ తను రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేస్తే వాటిని రిటర్నింగ్ అధికారి అమోదం తెలిపారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నామినేషన్ విషయంలో కొన్ని అభ్యం తరాలను రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకుని వెళ్లామన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విదేశాల్లో ఉన్నటువంటి పెట్టుబడులను అస్తులలో ఆఫిడవిట్ లో పొందు పర చలేదని, అంశాన్ని లేవనెత్తా మని, . ఇండియాలో ఉన్న కొన్ని అస్తులను పొందు పరచలేదని రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకెళ్లామ న్నారు. వివిధ కంపెనీల షేర్లను పొందు పరచ లేదన్నారు. విపిఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రయివేటు లిమిటెడ్ అని కాని ప్రభుత్వంతో సంబంధం ఉన్నటువంటి సంస్థలతో,సింగరేణి కాలరిస్ కూడ పనులు చేశారని, ఇవేవి ఆయన ధరఖాస్తులో చూపలే దన్నారు. అందుకే రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశామ న్నారు. న్యాయ నిపుణులతో చర్చించి కేంద్ర ఎన్నికల సంఘానికి పిర్యాదు చేస్తామన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

ఓటమి భయంతోనే ఫిర్యాదు

టిడిపి నేత రూప్‌కుమార్‌యాదవ్

విజయసాయిరెడ్డి ఓడి పోతామనే భయంతోనే వేమిరెడ్డి నామినేషన్ పై రాద్ధాంతం చేస్తున్నారని టిడిపి నేత రూప్‌కుమార్‌యాదవ్ అన్నారు. తప్పులుంటే అధికారులు చూస్తారని, ఆయనకు ఎందుకు అంత ఆత్రుత్తత అన్నారు. వేమిరెడ్డి గెలుపు ఎప్పుడో నిర్ణయం జరిగిం దన్నారు. ఎన్నికల అధికారులు పరిశీలించి ఒకే చెప్పారని తెలిపారు.

'పది' ఫలితాల్లో 'అంజలి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : 2024 మార్చిలో జరిగిన 'పది' పరీక్షా ఫలితాల్లో కందుకూరు కోవూరు రోడ్డు లోని అంజలి టూషన్స్‌లో శిక్షణ పొందిన 34 మంది విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి అందరూ ఉత్తీర్ణత పొందారని కాశీరత్నం తెలిపారు. పట్టణంలో ప్రభుత్వ పాఠ శాలలో చదువుతూ అంజలి టూ షన్స్‌లో శిక్షణ పొందిన షేక్ అర్షియా 600 మార్కులకు గానూ 535 మార్కులు సాధించి ట్యూషన్‌లో ప్రథమ స్థానం సాధించిదన్నారు. తమ ట్యూషన్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు యామిని ప్రియా 534 మార్కులు యశ్వంత్ కుమార్ 528 మార్కులు షేక్ ఫిర్దొస్ 520 మార్కులు భాను సంజన 513 మార్కులు డేవిడ్ రాజు 512 మార్కులు సూర్య మణికంఠ తేజ 515 మార్కులు కే శ్రీహరి 514 మార్కులు సాధించినారు. అలాగే గణితము నందు నూటికి నూరు మార్కులు సాధించిన విద్యార్థులు అర్షియా , భాను సంజన సోషల్లో నూటికి నూరు మార్కులు సాధిం చిన తమ విద్యార్థి అర్షియా ఈ ఫలితాలు సాధించిన విద్యా ర్థులను అంజలి టూషన్స్ గౌరవ సలహా దారులు బి వి కాశీ రత్నం, హజరత్ అభినందనలు తెలిపారు. గౌరవ సలహాదారులు కాశీ రత్నం మాట్లాడుతూ తమ ట్యూషన్‌లో శిక్షణ పొందిన 34 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో పాసు కావటం చాలా ఆనందదాయకముగా ఉందన్నారు.

షేక్ అరిషయా

యామిని ప్రియాంక

అన్నదానం మిన్న

ప్రజాశక్తి-అల్లూరు

ఆదాల మురళీకృష్ణ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం నార్త్‌ఆములూరులోని చైల్డ్ అనాథాశ్రమంలో ఉదయం, మధ్యాహ్నం, సాయత్రం అన్నదాన కార్యక్రమం కొండ్రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో పఠాన్ అబ్దుల్ నిర్వహించారు. పిల్లలు ఆదాల మురళీకృష్ణ రెడ్డి జన్మదిన శుభాక్షాంలు తెలిపారు. కార్యక్రమంలో చైల్డ్ ఆశ్రమ నిర్వహకులు శరత్, నార్త్ ఆములూరు సర్పంచ్ అములు, వెంకటేశ్వర్లు, రవి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లు రాజీనామా..

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని విరువూరు సచివాలయ పరిధిలో షేక్ నాయబ్, గుబిలి సంధ్య ఇద్దరు వలంటీర్లు తమ రాజీనామా పత్రాన్ని ఎంపిడిఒ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణకు శుక్రవారం అందజేశారు. వివిధ వ్యక్తిగత కారణాల వల్ల వాలంటరీ విధులకు రాజీనామా చేస్తున్నట్టు వారు తెలిపారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు పంచాయతీ అరుంధతి వాడలో టిడిపి ఇంటింటా ప్రచారాన్ని సీనియర్ నాయకులు పోతల సీనయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్‌ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : టిడిపి నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం అందరం కృషి చేద్దామని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సోదరుడు వేమిరెడ్డి వినోద్ రెడ్డి పేర్కొన్నారు. బోగోలు మండలం ఇబ్రహీంపేటలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం జనసేన పార్టీ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జనసేన జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, అఖిలభారత చిరంజీవి ఫ్యాన్స్ వైస్ ప్రెసిడెంట్ పావు జర్నీ చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర చిరంజీవి యువత వైస్ ప్రెసిడెంట్ ఏటూరి రవికుమార్ పాల్గొని వారు మాట్లాడారు. కార్యక్రమంలో బోగోలు మండలం టిడిపి మాజీ ఉపసర్పంచ్ బల్లం రెడ్డి పద్మనాభరెడ్డి, కావలి టౌన్ ప్రెసిడెంట్ పబ్బా సాయి, బోగోలు మండలం జనసేన కమిటీ, జన సైనికులు, తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగరం

మండలంలోని చాపురాళ్లపల్లి, గోగులపల్లి, ఎగువపల్లి, వడ్డీ పాలెం, అగ్రహారం, చిలకల మర్రి, గౌరవరం, సంజీవ్ నగర్ గ్రామాలలో ఆత్మకూరి టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శించారు. టిడిపి అమలు పరచబోయే సూపర్ సిక్స్ పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు వంట సిలిండర్ గ్యాస్‌లు, చదువుకున్న నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, కుటుంబంలో మంది ఆడపిల్లలు ఉన్న ప్రతి నెల రూ.1500 రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తుందని వివరించారు. మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆత్మకూరు టిడిపి అభ్యర్థిగా ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పోటీలో ఉన్నారని వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం చాపురాళ్లపల్లిలో వైసిపి నుంచి ఆనం సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షురాలు మునగపాటి సునీత సుబ్బరాజు, శ్రీకాంత్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వరికుంటపాడులో..

ప్రజాశక్తి వరికుంటపాడు :

వరికుంటపాడు మండలం, గణేశ్వరపురం రొంపి దొడ్ల నరసింహపురంతో పాటు పలు గ్రామాలలో ఉదయగిరి ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ సతీమణి కాకర్ల ప్రవీణ విస్తృత ప్రచారం చేశారు. అవ్వాతాతల వద్దకు వెళ్లి ఆశీర్వాదాలు అందుకున్నారు. బొట్టు పెట్టి మరి తమ భర్తను గెలిపించమని విజ్ఞప్తి చేస్తున్నారు. అక్షింతలు ఇచ్చి ఆశీర్వాదాలు అందుకుంటున్నారు. కాకర్ల ప్రవీణ ప్రచారానికి విశేష స్పందన లభిస్తుంది. ఎక్కడికి వెళ్లినా అపూర్వ స్వాగతం పలుకుతున్నారు. ప్రజా సేవకులు కాకర్ల సురేష్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపిస్తామని ముక్తకంఠంతో తెలుపుతున్నారు. విలాసవంతమైన జీవితాన్ని వదులుకొని పురిటిగడ్డపై మమకారంతో గత రెండు సంవత్సరాలుగా కాకర్ల ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలను ప్రజల ముంగిట ఉంచి ఎంతోమంది అభాగ్యులను ఆదుకొని, విశేషమైన వైద్య సేవలు అందిస్తూ పేదల ఆకలి తీరుస్తున్న ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థి తమ భర్త కాకర్ల సురేష్‌ను, జిల్లాలో 150 వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ఫ్లోరైడ్ సమస్యను పారదోలిన నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తేనే సంక్షేమం అభివృద్ధితో పాటు పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. సూపర్ సిక్స్ పథకాలు గురించి క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో పేరం సుధాకర్ రెడ్డి, బి వెంకటేశ్వర రెడ్డి, భాస్కర్‌రెడ్డి, గ్రామ నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.